
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
సోమవారం 9, జూన్, 2025







## ఈత కొలనులో కీచక పర్వం

- స్విమ్మింగ్ పూల్‌లో బాలికలతో అసభ్య ప్రవర్తన
- బాలికలు డ్రెస్ మార్చుకుంటుండగా లిపేర్స్ పేరుతో గదిలోకి

వివరాలు 2 లో..

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) - ఈత కొలనులో ఈత నేర్చుకోవడం కోసం వెళ్లే బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, వారు దుస్తులు మార్చుకుంటుండగా గదిలోకి వెళ్లి భయభ్రాంతులకు గురిచేస్తున్న ఒక కీచకుడి ఉదంతం తెలియ వచ్చింది. వివరాల్లోకి వెళితే మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్థానిక చెరువు కట్ట కింద నిర్వహిస్తున్న లేక్ పార్క్ ఈత కొలనులో ఈత నేర్చుకోవడానికి పట్టణంలోని అనేకమంది బాలబాలికలతో పాటు పెద్దవారు కూడా వెళ్తుంటారు. అయితే ఇదే క్రమంలో ఆదివారం ఉదయం ఒక బాలిక ఈత కొట్టడానికి ముందు దుస్తులు మార్చుకొనుటకై గదిలోకి వెళ్ళింది.

## మైనార్టీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



- కేబినెట్‌లో మైనార్టీలకు మొండిచేయి
- మైనార్టీల సమస్యల పరిష్కారం కోసం మైనార్టీ మంత్రిని నియమించాలి
- మైనార్టీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్ ) - తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేబినెట్ లో మైనారిటీలకు మంత్రి పదవి కెటాయించకుండా మొండిచేయి చూపించిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మైనారిటీల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. మైనారిటీ మంత్రి లేని కారణంగా గత కొన్ని నెలలు గా అనేక మైనారిటీ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ గురుకులాలు ఇరుకైన కిరాయి భవనాల్లో, అసౌకర్యాల మధ్య నడుస్తున్నాయని, ఇప్పటివరకు మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు కానీ, మైనారిటీ స్టడీ సర్కిల్లు లేవని అన్నారు. అలాగే వక్ఫ్ భూముల సర్వే, వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటు వంటి కీలక అంశాల్లో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.

2లో



## పల్లెప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నాంది పలికింది ఎర్రజెండానే -సాబీర్ పాషా

- అసమానతలులేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం
- అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది
- 'ఆపరేషన్ కాగార్'తో ప్రజలనుంచి ఎర్రజెండాను దూరం చేయలేరు
- ఉల్లాసంగా ఉమ్మడి బంగారుచెలక, మైలారం జీపీల సిపిఐ గ్రామశాఖల మహాసభలు
- తిప్పగుట్ట గ్రామంలోర్యాలీ-భారీగా తరలివచ్చిన గిరిజనం

లక్ష్మీదేవిపల్లి ,సూర్య ,సూర్య (మేజర్ న్యూస్ ) - దోపిడీ, అణచివేతకు గురవుతూ దుర్భరజీవితం గడుపుతున్న ఏజెన్సీ పల్లె ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నంది పలికి ఆధునికతవైపు నడిపించింది ఎర్ర జెండానేనని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. రాష్ట్ర వ్యాపిత జరుగుతున్న మహాసభల్లో భాగంగా ఆదివారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని మైలారం, బంగారు చెలక, చింతకుంట, పూనుకుడుచెలక, లక్ష్మీపురం, బొజ్జలగూడెం గ్రామపంచాయతీల పరిధిలోని 31 గ్రామశాఖల సంయుక్త మహాసభ తిప్పగుట్ట గ్రామంలో జరిగింది. మహాసభ సందర్భంగా గ్రామంలోని వీధిలో భారీ ప్రదర్శన నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేసిన మహాసభను సాబీర్ పాషా ప్రారంభించారు.

2లో

## ఆరున్నర గంటలు... ఇరవైనాలుగు శుభకార్యాలు

- పాలేరు, ఖమ్మం నియోజకవర్గాలను చుట్టేసిన మంత్రి పొంగులేటి సతీమణి మాధురి
- ఆలయ విగ్రహా ప్రతిష్టా మహోత్సవాలకు హాజరు
- వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వాదం



2లో

పాలేరు / ఖమ్మం : ఆదివారం ఉదయం సమయం తొమ్మిదిన్నర గంటలు పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం సీత్యా తండాలో అభయ అంజనేయస్వామి విగ్రహా ప్రతిష్టకు హాజరు కార్యక్రమంతో ప్రారంభమైన తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పర్యటన అక్కడ నుంచి నిర్విరమంగా సుమారు ఆరున్నర గంటలపాటు పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో కొనసాగింది.




2లో

## బీసీ రిజర్వేషన్ సదస్సును జయప్రదం చేయండి

జూన్ 10న, తీన్మార్ మల్లన్న ఖమ్మం రాక.. ఆర్.జె.సి. కృష్ణ

# ఈత కొలనులో కీచక పర్వం

మొదటి పేజీ తరువాయి

అదే సమయంలోఅక్కడి నిర్వాహకుడు  బాలిక ఉన్న గదిలోకి వెళ్లడంతో భయభ్రాంతులకు గురి అయిన  ఆ బాలిక బయటకు వచ్చి తన తండ్రితో ఈ విషయం చెప్పగా బాధితులు పోలీసులకు తెలియజేశారు. ఈ విషయం తెలిసిన నిర్వాకుడు అందుబాటులో లేకుండా పరాలైనట్లు అక్కడివారు తెలిపారు. అంతేకాకుండా లేక్ పార్క్ లో గత కొద్ది రోజుల నుండి సమయపాలన లేకుండా అర్ధరాత్రి సమయం లో కూడా స్విమ్మింగ్ చేస్తున్నారన్న ఆరోపణలు వినబడుతున్నాయి. అంతేకాకుండా నిబంధనలకు విరుద్ధంగా రాత్రి వేళల్లో పార్టీలో నిర్వహిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు కూడా తెలియ వచ్చింది. లాభార్జనే ధ్యేయంగా పెట్టుకొని లేక్ పార్క్ నందు విచ్చలవిడిగా చట్ట విరుద్ధ కార్యక్రమాలకు తెరలేపిన్నట్లుగా అర్థమవుతుంది. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ లేక్ పార్క్ పై దృష్టి సారించి ఆహ్లాదం ఆనందం కోసం వచ్చే పట్టణ ప్రజానీకానికి న్యాయం చేయాలని ప్రజల కోరుతున్నారు.

### ఇల్లందు సీఐ, మున్సిపల్ కమిషనర్ వివరణ

ఈ విషయమై ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ ను అడగగా కంప్లైంట్ ఏమి రాలేదని అన్నారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ పై వచ్చిన ఆరోపణలు నిజమని తేలితే అతని కాంట్రాక్టర్లు రద్దుచేసి వేరే వాళ్లకు ఇస్తామని అన్నారు. లేక్ పార్క్ సమయపాలనను పాటించేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ అన్నారు.

# మైనార్టీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి వక్ఫ్ బోర్డు, మైనారిటీ సంక్షేమ శాఖలలో ఉద్యోగ నియామకాలు జరగలేదని, గత ప్రభుత్వం ఉర్దూ మీడియం స్కూళ్లను ఇంగ్లీష్ మీడియంగా మార్చి ఉర్దూ భాషను కనుమరుగు చేసిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తోందని, ఈ చిన్నచూపు తగదని హితవు పలికారు. ఓసిలు 6, ఎస్సీలు 4, బీసీలు 3, ఎస్టీల నుండి ఒకరిని మంత్రి వర్గంలోకి తీసుకున్న  ముఖ్యమంత్రికి మైనార్టీల నుండి ఒక్కరూ కనిపించకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. మైనార్టీలను కేవలం ఓటు బాంకు కోసం మాత్రమే ఉపయోగించుకుంటున్న కాంగ్రెస్ అదిష్టానం ఆలోచనా సరళిని మార్చుకోవాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి త్వరలో జరగనున్న క్యాబినెట్ విస్తరణలో మైనారిటీలకు సముచిత స్థానం కల్పించాలని, లేని మైనార్టీల నుండి తీవ్ర వ్యతిరేఖతను ముఖ్యమంత్రి మూట కట్టుకోవటం ఖాయమన్నారు. మైనారిటీల నుండి మంత్రి లేకపోవటంతో మైనారిటీల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి,అక్కడే అన్న చందంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని యాకూబ్ పాషా ప్రభుత్వానికి సూచించారు. సమావేశంలో హుస్సేన్ ఖాన్, సలీం, గౌస్ పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ సదస్సును జయప్రదం చేయండి

**ఖమ్మం సూర్య బ్యూరో:** జూన్ 10న ఖమ్మంలో 42% బీసీ రిజర్వేషన్ అమలు తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని ఎంబి గార్డెన్లో మధ్యాహ్నం  2 గ,లకు సదస్సును నిర్వహిస్తున్నాము.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా   శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న ,జస్టిస్ చంద్రకుమార్   తదితిర బహుజన మేధావులు హాజరవుతున్నారు.. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ  కరపత్రాన్ని ఆవిష్కరిస్తూ  ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ 42% రిజర్వేషన్ బీసీ ప్రజలు సాధించుకోవడంతోపాటు కేంద్ర ప్రభుత్వం జరపబోవు జనగణలో కులగనను అంశాన్ని కూడా ఈ సదస్సు సందర్భంగా చర్చిస్తాము అని అన్నారు. ముఖ్యంగా ఖమ్మం ప్రాంతంలోని బీసీ సమాజం ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబాటుతనానికి అత్యధికంగా గురి అవుతున్నది .. కనుక ఈ రిజర్వేషన్ అమలు అవుతే  బీసీ సమాజానికి ఆత్మగౌరవం కలుగుతుంది. కనుక తక్షణమే ఈ ప్రభుత్వం 42% రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు.. బహుజనుల ఆత్మగౌరవ ప్రతీకగా జరిగే ఈ సదస్సును ఖమ్మంలోని బహుజన కుల సంఘాలు.. ఆయా పార్టీలోని బహుజన మేధావర్గం అందరూ కూడా హాజరై ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు

# ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారే



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే జారే అది నారాయణ ఆదివారం పరిశీలించి పలు సూచనలు సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి సొంత ఇంటి నిర్మాణం కలగానే మిగిలిపోతుందని అనుకున్నామని కానీ ఇందిరమ్మ ప్రభుత్వం వల్ల ఆ కల నిజమైంద న్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మోరంపూడి వెంకటేశ్వరరావు , దొడ్డ భాస్కరరావు , చిత్తాడు శ్రీనివాసరావు నీ, భూబత్తుల శివనాగరాజు, దొడ్డ నరేష్, కర్లపూడి బాలు ములగలపాటి సన్నీ,  కందుకూరి సత్యం కాంగ్రెస్ పార్టీ నాయకులుపాల్గొన్నారు.

# పల్లెప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నాంది పలికింది ఎర్రజెండానే -సాబీర్ పాషా








మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని, అన్యాయం, దోపిడీ, అణచివేతలున్నంతకాలం ఎర్రజెండా ఉంటుందని స్పష్టం చేశారు. ఉమ్మడి బంగారుచెలక, మైలారం గ్రామపంచాయతీ పరిధిలో పేదల పక్షాన నిలబడి అనేక భూపోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం వహించి వేలాది ఎకరాలను పేదలకు పంచి బతుకు దారి చూపిందని, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు శక్తివంచన లేకుండా కృషిచేసిందని, ఆ పోరాటాల ఫలితంగానే గ్రామీణ జనం కమ్యూనిస్టు పార్టీకి బలమయ్యారన్నారు. ఇక్కడి ప్రజలను చైతన్యవంతం చేసి ప్రశ్నించే, ఎదురించే, పోరాడే తత్వాన్ని నేర్పిందని పేర్కొన్నారు. కమ్యూనిస్టులు లేకుండా చేయాలని కుట్రలు చేసిన వారిని ఇండ్లకే పరిమితం చేసిన పోరాట పటిమా ఈ ప్రాంత గ్రామీణ ప్రజలదని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, కమ్యూనిస్టులను లేకుండా చేయాలని కేంద్రంలోని మోడీషా ద్వయం కలలు కంటోందని, ఎర్ర జెండాను, కమ్యూనిజాన్ని ప్రజల నుంచి దూరం చేయలేరన్నారు. మావోయిస్టులను, కమ్యూనిస్టులను లేకుండా మోయాలనుకోవడం వారి అవివేకమని, ఆపరేషన్ కగార్ చర్యలకు స్వస్తి చెప్పి  ప్రజలకు కావాల్సిందేంటో గుర్తించి వాటిని ప్రజల ధరించేందుకు కేంద్రం పూనుకోవాలని సూచించారు. అనంతరం 31 గ్రామాల నూతన కమిటీలను పార్టీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు దీటి లక్ష్మీపతి, నాయకులు నూనావత్ గోవిందు, కంటెం సత్యనారాయణ, దారా శ్రీనివాసరావు, జోగా రామయ్య, సపావట్ రవి, బానోత్ నెహ్రు, జర్పుల ఉపేందర్, పరిపర్తి రాజు, జోగా రాజబాబు, కోడి లింగయ్య, జలీల్ పాషా, శర్వన్, జనార్దన్, లాలూ, లక్ష్మీనారాయణ, వరుస రామస్వామి, ముత్తయ్య, మోహన్, శంకర్, గోపాల్, జానయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరున్నర గంటలు...ఇరవైనాలుగు శుభకార్యాలు









మొదటి పేజీ తరువాయి

పర్యటనలో భాగంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన ఆలయ విగ్రహా ప్రతిష్టా మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. వివాహ వేడుకలకు హాజరై నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పంచెకట్టు, ఓణీల అలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారులను దీవించారు. ఇలా ఆదివారం రోజంతా ఆయా ప్రాంతాల్లో జరిగిన శుభకార్యాలకు హాజరవుతూ బిజీబిజీగా గడిపారు. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం బికారి తండా, సీత్యా తండా, నాయకన్ గూడెం, పాలేరు, చేగొమ్మ గ్రామాల్లో, నేలకొండపల్లి మండలం కోరట్లగూడెం, పైనంపల్లి, గువ్వలగూడెం గ్రామాల్లో, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమళ్ల, సత్యనారాయణ పురం, కరుణగిరి, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని దానవాయిగూడెం, ఎఫ్ సీ ఐ గోదాం, ఖానాపురం, బల్లేపల్లి, శ్రీనగర్ కాలనీ, రాపర్తినగర్ , గోపాలపురం, మమత రోడ్ తదితర ప్రాంతాల్లో జరిగిన శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. – పుష్పగుచ్ఛాలు... మంగళ హారతులతో ఘనస్వాగతం.... ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకుంటున్న లబ్ధిదారుల వద్దకు... వివాహ వేడుకలు, ఇతర శుభకార్యక్రమాలు జరుపుకుంటున్న ఇండ్లకు, ఫంక్షన్ హాళ్లకు స్వయంగా మంత్రి పొంగులేటి సతీమణి విచ్చేయడంతో కార్యక్రమ నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు. పొంగులేటి సతీమణి మాధురి అడుగుపెట్టిన ప్రతీ చోట నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు... మంగళ హారతులు ఇచ్చి, శాలువాలు కప్పి సత్కరించారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ అభివృద్ధి కోసం ఫోరమ్ ఫర్ బెటర్ పాల్వంచ అహర్నిశలు కృషి చ్చేస్తుంది







**పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ ) –** పాల్వంచ బృందావన్ హొటల్లో ఫోరమ్ ఫర్ బెటర్ పాల్వంచ ఆధ్వర్యంలో సమావేశం నూకల రంగారావు గారి అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణానికి చెందిన ప్రముఖులు పాల్గొని  మాట్లాడుతూ “పాల్వంచ పట్టణానికి  పునర్వైభావానికి ప్రజాప్రతినిధుల మీద ఒత్తిడి తెచ్చే బాధ్యత ఫోరం ఫర్ బెటర్ పాల్వంచ తీసుకుంటుందని పాల్వంచ పట్టణంలో నూతన 800 మెగా వాట్ పవర్ ప్లాంట్ స్థాపన, ఎన్ఎం డి సి  పునర్వ్యవస్థీకరణ, పట్నానికి వివిధ కేంద్రీయ విశ్వ విద్యాసంస్థలస్థాపన, ఐటీ హబ్, ఇండస్ట్రియల్ పార్క్, ఆటోనగర్ ఏర్పాటు, పాల్వంచ పట్టణానికి చెందిన పట్టణానికి మౌలిక సదుపాయాలు కల్పన వివిధ ప్రాజెక్టు చేపట్టాలి. ప్రజాప్రతినిధులు , ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకునేటప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలతోని, వివిధ రాజకీయ పార్టీలతోని ప్రజా సంఘాలతోని వివిధ అసోసియేషన్లతోని చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. పాల్వంచ పరిశ్రమలకు అనువైన ప్రదేశం. పాల్వంచ కరకవాగు ప్రాంతంలో రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలి. కిన్నెరసాని అభివృద్ధి చేసి జూ పార్క్ ఏర్పాటు చేయాలి. త్వరలో పాల్వంచ పట్టణంలో ప్రజల సందేహాలని నివృత్తి చేయడానికి స్థానిక ఎమ్మెల్యే గారి తోను , అధికారులతోనూ సమావేశం నిర్వహించడానికి కృషి చేస్తాము అన్నారు . పాల్వంచ అభివృద్ధి కోసం ఫోరమ్ ఫర్ బెటర్ పాల్వంచ రాజీ లేని పోరాటం చేస్తుంది. పర్యాటక రంగపరంగా పాల్వంచని అభివృద్ధి చేసి టూరిజం హబ్ గా తీర్చిదిద్దాలి.ఈ కార్యక్రమంలో ముంతపురి రాజు గౌడ్, కాల్వ భాస్కర్, బుడగం రవి, కాపా కృష్ణమోహన్, వై.సాంబశివరావు, జమాల్ సైదులు, కట్టా వెంకట నారాయణ, కళ్యాణం లక్ష్మిపతి, పాటిబండ్ల అభినవ్, యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, బుద్ది కిషోర్, పోనిశెట్టి వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసరావు, తులసి రామ్, ఆరుద్ర సత్యనారాయణ, సాధం రామకృష్ణ, మంజూర్, దున్నపోతుల రాజు, ఆలపాటి ప్రసాద్, నగేష్, చేనుమోలు శ్రీను, సాంబశివరావు, జైన్ కుమార్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 11 సంవత్సరాలు విజయవంతంగా సాగిన మోడీ పాలన



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** దేశంలో 11 సంవత్సరాలు విజయవంతంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలన కొనసాగిందని రాష్ట్ర గిరిజన అధికార ప్రతినిధి భూక్య శీను నాయక్ అభిప్రాయపడ్డారు. ఆదివారంటేకులపల్లి మండలంలో బీజేపి పార్టీ మండల అధ్యక్షులు తేజావత్ శంభూ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వికసిత్ భారత్ అమృత కాలం,సేవ,సుపరిపాలన,పేదల సంక్షేమానికి మోడి ప్రభుత్వం విజయవంతంగా 11 ఏళ్ళు పూర్తిచేయటం జరిగిందన్నారు. అభివృద్ధితో పాటు ,పహాల్గవ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మోడి ప్రభుత్వం చేసిన ,సిందూర్ ప్రతిదాడిని కేవలం, ఇద్దరు మహిళా ఆర్మీ ఆఫీసర్స్ సహాయంతో పాక్ పై సాధించిన విజయం గురించి వివరించారు.గ్రామాల్లో,పట్టణాల్లో పార్టీ బలోపేతం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలం నాయకులు ధారావత్ ద్రావ్ సింగ్,చిక్క వెంకటేశ్వర్లు,బాలాజీ నాయక్,ఇల్లందు నియోజకవర్గ నాయకులు హతిరాంనాయక్,పూన్య నాయక్,మండల ,ప్రధాన కార్యదర్శి నాగేందర్,కార్యదర్శి లక్పతి నాయక్, వినోద్, రాందాస్, బాల, రాజు, నవీన్ , జమాల్,అప్పారావ్ మహిళా నాయకులు గంగా తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ చిత్రపటానికి లకావత్ గిరిబాబు నివాళి


### మదన్ లాల్ సంస్మరణ సభలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ చిత్రపటానికి వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు నివాళులర్పించారు.ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో ఆదివారం మదన్ లాల్ సంస్మరణ సభ నిర్వహించారు.గిరిబాబు మాట్లాడుతూ 2014 లొ జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన మదన్ లాల్ వైరా నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసారన్నారు.వైరా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు మదన్ లాల్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే చేపట్టినవని పేర్కొన్నారు.గెలుపు ఓటములకు అతీతంగా మదన్ లాల్ ప్రజలతో మమేకమై ఉండేవారని అన్నారు.భౌతికంగా ఆయన దూరమైనా నియోజకవర్గానికి ఆయన చేసిన సేవలతొ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని గిరిబాబు పేర్కొన్నారు.అనంతరం మదన్ లాల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి,పోతురాజు రామారావు, పురస్తపురపు రామకృష్ణ,మోదుగు నరసింహారావు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభం

### ముఖ్య అతిథిగా పాల్గొన్న సాబీర్ పాషా



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని కారుకొండ గ్రామ పంచాయితీలో ఆదివారం గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో సాబీర్ పాషాతో పాటు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు , సపవత్ రవి , గౌడ సంఘం నాయకులు గుండ్ల నరసయ్య , కళ్లెం సత్యనారాయణ , గౌడి వెంకట రామారావు , గుండ్ల రవి , కళ్లెం శ్రీశైలం , గౌడి చక్రయ్య , తండా రాములు , మాచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చదువు జీవితాన్ని వెలిగించే దీపం - డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్







### గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు

### విశ్రాంత ఉద్యోగుల ప్రోత్సాహం మరువలేనిది

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్ ) –** పట్టణంలో గల జిల్లా గ్రంథాలయం నందు సీనియర్ సిటిజన్స్ విద్యానగర్ కాలనీ వారి ఆధ్వర్యంలో పదివేల రూపాయలు విలువ చేసే సాధారణ వేడి , చల్లని , త్రాగునీరు అందించే వాటర్ కూలర్ ను జిల్లా గ్రంథాలయానికి డి.ఎస్.పి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో అందజేశారు . ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ చదువు జీవితాలని వెలిగించే చక్కటి దీపం అని, సామాన్య కుటుంబాన్ని సంపన్న కుటుంబంగా తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు . కష్టపడి ఇబ్బందులను ఓర్చుకుని మంచిగా చదువుకున్న వారు నేడు ఉన్నత స్థానాల్లో నిలిచారని చెప్పారు. నేటి రోజుల్లో చదువుకునేందుకు ప్రభుత్వాలు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నాయని, కనీస మౌలిక సదుపాయాలు లేని రోజుల్లో వీధి దీపాలు, కిరోసిన్ లాంతర్ల ముందు కూర్చుని చదువులు సాగించారని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు.విద్యార్థులు ఓ లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదివిన నాడు లక్ష్యం సహకారం అవుతుందని , కృషి పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదన్నారు. గ్రంథాలయాలు ప్రత్యక్ష దేవాలయాలు వంటివనీ, వాటిని సద్వినియోగం చేసుకొని మంచి వాతావరణంలో చదువుకోవాలని సూచించారు. గ్రంథాల యాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు సదుపాయాలు కల్పిస్తుందని మెరుగైన సమాజాన్ని తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విశ్రాంత ఉద్యోగులు తమకు వచ్చే నెలవారి పింఛన్లలో మంచి సమాజాన్ని ఏర్పాటు చేసేందుకు గ్రంథాలయాల్లో ఉన్న అవసరాలను గుర్తించి వాటిని సమకూర్చేందుకు ముందుకు రావడం గర్వకారణం అన్నారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి బ్రతుకులను బంగారు మయంగా మలుచు కోవాలని, మన ప్రవర్తన ఆధారంగానే జీవితాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు జి. మణి మృదుల, సీనియర్ సిటిజెన్ సభ్యులు, ప్రెసిడెంట్ కోట్ల నాగేశ్వరరావు, సెక్రటరీ సురేష్ కుమార్ ట్రెజరర్ ధర్మరాజు, కేశవరావు విద్యార్థిని, విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

# భద్రాచలం సమస్యలను విస్మరిస్తున్న ప్రజా ప్రతినిధులు

### కరకట్ట పనులు వేగంగా పూర్తి చేయాలి

### అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు



**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ ) –** భద్రాచలం సమస్యలను విస్మరిస్తున్న ప్రజా ప్రతినిధులు ఎంపీ, మంత్రులు, యంమ్మెల్యే లు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు విమర్శించ్చారు. భద్రాచలం పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనుల జాప్యం తో మరోసారి భద్రాచలం పట్టణ ప్రజలకు ముంపు భయం పట్టుకున్నదని. వెంటనే కరకట్ట పనులకు కావలసిన నిధులను కేటాయించి పనులను వేగవంతం చేయడంతో పాటు పట్టణ వ్యాప్తంగా ఉన్న స్లూ ఈజ్ ల మరమ్మతులు చేపట్టి భద్రాచలం పట్టణాన్ని గోదారి ముంపు నుండి కాపాడాలని సిపిఐఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక చంద్రరావు భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ కమిటీ సమావేశానికి మచ్చ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరటం లేదని ప్రతి సంక్షేమ పథకంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతివాటం స్పష్టంగా కనిపిస్తుందని ఆయన ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం అత్యంత గందరగోళంగా తయారైందని అధికారులు ప్రకటించిన పేర్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్న పేర్లకు ఏమాత్రం పొంతన ఉండటం లేదని ఎవరిష్టం వచ్చినట్టు వారు లబ్ధిదారుల పేర్లు ప్రకటిస్తూ గందరగోళాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయ పార్టీల జోక్యాన్ని సహించేది లేదని అధికారులు చిత్తశుద్ధితో సర్వే నిర్వహించి అరులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మచ్చ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా హడావుడిగా శంకుస్థాపన చేసిన కర్కట పనులను నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న తుమ్మల పొంగి రెడ్డి నిధులు మేమే తెచ్చామని గొప్పలు చెప్పుకోవటం తప్ప ఇష్టంగా కరకట్ట నిర్మాణానికి ఎంత నిధులు అవుతాయో కనీస అంచనా కూడా వేయటం లేదని అన్నారు. ఇరిగేషన్ అధికారులు అంచనా ప్రకారం కరకట్ట నిర్మాణానికి 100 కోట్లు ఖర్చు అవుతాయని నివేదికిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేవలం 30 కోట్ల అంచనా తోనే పనులు చేస్తుందని దాని ఫలితంగా మరోసారి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ కూనవరం రోడ్డు శాంతినగర్ రామాలయ పరిసర ప్రాంతాలు ముంపుకి గురికాక తప్పదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మంత్రులు జోక్యం చేసుకొని కరకట్ట నిర్మాణానికి కావలసిన విధులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎం ఆధ్వర్యంలో గత మూడు నెలలుగా స్థానిక సమస్యలపై సర్వే నిర్వహిస్తున్నామని సర్వేల సందర్భంగా వచ్చిన సమస్యలపై దశల వారి ఉద్యమాలకు పార్టీ శ్రీకారం చుడుతుందని అన్నారు. ఈ సమావేశం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు,సున్నం గంగ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు,పారేలి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి ఉస్తెల జ్యోతి కొలకాని రమేష్ ధనకొండ రాఘవయ్య కుంజా శ్రీనివాస్ కొరాడా శ్రీనివాస్ సంద్ర భూపేంద్ర ఎస్ అజయ్ కుమార్ అంబుజీరత్నం, కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కుటుంబానికి ప్రమాద భీమా రూ. 1 కోటి ఆర్థిక సహాయం




**కొత్తగూడెం అర్బన్ ,సూర్య (మేజర్ న్యూస్ )-** కార్పొరేట్ జీతం ప్యాకేజీ పథకం కింద సింగరేణి ఉద్యోగి కుటుంబానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 1 కోటి వ్యక్తిగత ప్రమాద బీమాతో ఆర్థికంగా సహాయం చేసింది. సింగరేణి కంపెనీలో మణుగూరు ఓపెన్ కాస్ట్‌లో టెక్నికల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ముల్చంద్ దురదృష్టవశాత్తు మణుగూరు ఓపెన్ కాస్ట్‌లోఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా లో జీతం ఖాతాను నిర్వహిస్తున్న ప్రతి సింగరేణి ఉద్యోగి కుటుంబానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 1 కోటి బీమా కవరేజీని అందిస్తోంది. ఈ పథకంలో భాగంగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జూన్ 6 వ తేదీన సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు , ఎస్ బి ఐ రీజినల్ మేనేజర్ ఎం సత్యనారాయణ చేతుల మీదుగా ఎస్ బి ఐ ప్రాంతీయ వ్యాపార కార్యాలయంలో మరణించిన వ్యక్తి నామినీ హరి దేవి విశ్వకర్మకు రూ. 1 కోటి చెక్కును అందజేసింది.సింగరేణి అధికారులు, సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు , మరణించిన వ్యక్తి నామినీ సింగరేణి సీఎండీకి హరిదేవి విశ్వకర్మ కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
www.suryaa.com

సోమవారం 9, జూన్, 2025

# మందలపల్లి పంచాయతీలో నిబంధనలకు తూట్లు





### ఎంపిఓ, కార్యదర్శిల ఇష్టారాజ్యం

### ఇబ్బందులు పడుతున్న ప్రకాష్‌నగర్ వాసులు

**అశ్వారావుపేట, సూర్య, (మేజర్‌న్యూస్)-** మండల పరిధిలోని మందలపల్లి పంచాయతీలో నిబంధనలకు నీళ్ళు వదులుతున్నారు. పంచాయతీ కార్యదర్శి, ఎంపిఓల ఇష్టారాజ్యంతో స్తానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎంపిఓ, కార్యదర్శులు ఆడిందే ఆట పాడిందే పాటగా ఇక్కడ కొనసాగుతుండటంతో వాహన దారులు, పాదచారులు అనేక అవస్థలు పడుతున్నారు. పంచాయతీ పరిధిలోని ప్రకాష్‌నగర్ కాలనీలో ప్రధాన రహదారి నుండి లోపల అంతర్గత రహదారికి వచ్చేమార్గంలో అడ్డంగా డ్రైనేజీపై ఓ బడ్డీ పెట్టడంతో ఈ పరిస్థితి నెలకొంది. మురికి నీరు వెళ్ళే డ్రైనేజీని పూడ్చి అక్కడ బడ్డీ ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతంలో మురికినీరు బయటకు వెళ్ళేదారి లేక నీరు నిల్వ ఉండటంతో తీవ్ర దుర్వాసన వస్తుంది. ఇక్కడే అంబేద్కర్ విగ్రహంతో పాటు ప్రయాణీకులు ఆటోలు, బస్‌లు ఎక్కేందుకు ఇక్కడ ఉంటారు. ఈ సమస్యతో వారు నానా ఇబ్బందులు పడుతున్నారు. మురికినీరు చెత్తాచెదారం ఉండటంతో ఇక్కడ నిలవలేని పరిస్థితి అంతేకాకుండా ఈగలు, దోమలు విజృంభిస్తుండటంతో ఆ ప్రాంత వాసులకు ప్రాణశంకటంగా మారింది. ఇక్కడ ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఈ బడ్డీ ఇక్కడ పెట్టుకున్నందుకు సదరు వ్యాపారి పంచాయతీ కార్యదర్శికి ఆమ్యామ్యాలు ముట్టచెప్పినట్లు కూడా ఇక్కడ ఆరోపణలు వినిపిస్తున్నాయి.బడ్డీ ఏర్పాటుతో ఇబ్బందుపుడుతున్న ప్రకాష్‌నగర్ కాలనీ వాసులు బడ్డీని తొలగించాలంటూ పంచాయతీ కార్యదర్శికి, ఎంపిఓకి వినతిపత్రాలు ఇచ్చినప్పటికి వారు చూసి చూడనట్లు వ్యవహరించడంతో స్థానికులు చేస్తున్న ఆరోపణలకు బలం చేకూరుతుంది. ప్రజలకు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులుగా ఉన్న ఈ బడ్డీని తొలగించాలని ఆ ప్రాంత వాసులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# నేటి మహాధర్నాను విజయవంతం చేయండి

### టిఆర్ఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రైతాంగానికి అందించాలని, మోసపూరిత వాగ్దానాలతో గద్దినెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడుఇల్లందు తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న మహా ధర్నా కార్యక్రమానికి టిఆర్ఎస్ శ్రేణులు కదలి రావాలని జిల్లా మాజీ అధ్యక్షులు దిండిగల రాజేందర్ పిలుపునిచ్చారు . ఉదయం 10:00 గం.లకు భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ మరియు మండల పార్టీ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాజేందర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, బేతంపూడి సొసైటీ అధ్యక్షుడు లక్కినేని సురేందర్, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్,ఇల్లందు మండలం మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర్ భావు



సింగ్ నాయక్ 11వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శ్రీను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్ రంగనాథ్,ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, ఇల్లందు పట్టణ యువజన నాయకులు గిన్నారాపు రాజేష్, ఇల్లందు నియోజకవర్గ సోషల్ మీడియా విభాగం ఇంచార్జ్ లు సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్,ఎంటెక్ మహేందర్,లలిత్ కుమార్ పాసి,మాజీ కోషన్స్ సభ్యులు ఘాజి , బజారు సత్యనారాయణ పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌ల రద్దు చేయాలి - సీ ఐటీ యూ

### జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ ) –** కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9 వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అన్ని రంగాల కార్మికులు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి అధ్యక్షతన సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో ఎ.జే రమేష్ మాట్లాడుతూ లేబర్ కోడులు అమలు చేయడం ద్వారా కేంద్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతుందని తద్వారా శ్రమదోపిడిని మరింత తీవ్రతరం చేయాలని ప్రయత్నిస్తుందని పేర్కొన్నారు. అనేక పోరాటాలు త్యాగాల ఫలితంగా సాధించుకున్న ఎనిమిది గంటల పని చట్టం లేబర్ కోడుల వల్ల ఉనికిని కోల్పోతుందని తెలిపారు. బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే ఎనిమిది గంటల పని స్థానంలో 10 నుండి 12 గంటల పనిని ప్రవేశపెట్టాయని ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 10 విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించిందని తెలిపారు. సంఘం పెట్టుకునే హక్కు సమస్యలపై పోరాడే హక్కు కార్మికులు కోల్పోతారని సిఐటియు పేర్కొన్నది. కార్పొరేట్ కంపెనీలు, పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తల ప్రయోజనాల కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కుల పై దాడి చేస్తుందని ఏజే రమేష్ విమర్శించారు. ఇప్పటికే దేశంలో నిజ వేతనాలు తగ్గిపోయి కార్మికుల కొనుగోలు శక్తి గణనీయంగా పడిపోయిందని,మరోవైపు పారిశ్రామికవేత్తలు ,కార్పొరేట్ కంపెనీల



లాభాలు మాత్రం గణనీయంగా పెరుగుతున్నాయని ఇటువంటి స్థితిలో కార్మిక హక్కులన్నింటినీ తొలగించడం ద్వారా మరిన్ని లాభాలను కార్పొరేట్లకు కట్టబెట్టే లక్ష్యమే లేబర్ కోడులలో దాగి ఉందని సిఐటియు పేర్కొన్నది. దేశవ్యాప్తంగా విభజన రాజకీయాలను రెచ్చగొడుతూ మతం, కులం పేరిట ప్రజల మధ్య చీలికలు తీసుకొస్తూ కార్మిక హక్కులపై కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడి చేస్తుందని ఈ దాడిని ప్రతిఘటించేందుకే జూలై 9 సమ్మె అని పెర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు మండల కేంద్రాల్లో సమ్మె జయప్రదం కోసం సిఐటియు కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమల్లో సమ్మె విజయవంతం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ పిట్టల అర్జున్ ,గద్దల శ్రీనివాస్, కె. సత్య, ధనలక్ష్మి, ఎస్ ఏ నబి, జిల్లా కమిటీ సభ్యులు పాయం రాధాకుమారి ,తాళ్లూరి కృష్ణ, భూక్య రమేష్ ,ఝాన్సీ, నిమ్మల మధు తదితరులు పాల్గొన్నారు.

# మృగశిర కార్తె రోజు చేపల కోసం బారులు తీరిన జనం



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** ఆదివారం నుంచి మృగశిర కార్తె ప్రారంభం కావడంతో మండలంలోని చేపల చెరువులు,ప్రధాన రహదారుల వెంట చేపల కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.ఆదివారం తెల్లవారుజాము నుంచే గ్రామాల్లో చాపల విక్రయాలు జోరందుకున్నాయి. మృగశిర కార్తె రోజున చేపల కూర తినాలనే ఉత్సాహంతో ప్రజలు చెరువుల వద్ద బారులు తీరారు.ఈ కార్తె రోజున చేపలు తింటే శ్వాస కోశ సంబంధ వ్యాధులు దరి చేరవని ప్రజలు విశ్వసిస్తారు.ఈ కార్తెలో వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటాయని వాటిని తట్టుకునేందుకు చేపలను తినాలని ప్రజలు నమ్ముతారు.చెరువుల వద్ద,గ్రామాల్లో కేజీ చేపలు రూ 150 నుంచి 200 లకు విక్రయించారు.

# భారత్ గ్యాస్ వినియోగదారులకు అవగాహన సదస్సు

### అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు..




**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ):** మండల పరిధిలోని అల్లిపల్లి రెడ్యాలపాడు గ్రామాలలో ఆదివారం భారత్ గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ వాడకంపై అశ్వరావుపేట శ్రీ సాయి గ్యాస్ ఏజెన్సీ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల భారత్ గ్యాస్ బాధ్యుడు మేకల ఉపేంద్ర మాట్లాడుతూ వంట గ్యాస్ వాడక విధానాలు... గ్యాస్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు ఈ క్రమంలోనే గ్యాస్ లీకేజీ అవుతున్నట్లు అనుమానం ఏర్పడితే వెంటనే గ్యాస్ ఏజెన్సీ వారికి సమాచారం అందించాలని వినియోగదారులను కోరారు. గ్యాస్ ఎక్కువకాలం రావడానికి గృహిణిలో చిన్న చిన్న చిట్కాలను అనుసరించాలని అన్నారు. ఈ దిశలోనే ఇప్పటివరకు కేవైసీ చేయించుకొని వారు గ్యాస్ కార్యాలయానికి వెళ్లి కేవైసీ చేయించుకోవాలని అన్నారు. లేనిపక్షంలో డి పి సి ఎల్ ఆదేశాల అనుసారంగా గ్యాస్ సరఫరా నిలిపివేయబడుతుందని హెచ్చరించారు. ఫోన్ ద్వారా గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులు గ్యాస్ బాయ్స్ కు ఓటిపి ఓటిపి తెలిపి సహకరించాలని కోరారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో గ్యాస్ డెలివరీ బాయ్స్ నాని,మహేష్, నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గాలి దుమారానికి రోడ్డుపై పడ్డ చెట్టు

### గాలికి లేచిన రేకుల ఇల్లు





**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) :** కొత్తగూడెం, ఇల్లెందు జాతీయ ప్రధాన రహదారిలోని టేకులపల్లి మండల పరిధిలోని సులానగర్ గ్రామ సమీపంలో ఆదివారం భారీ వృక్షం రోడ్డుపై పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆ ప్రాంతంలో భారీగా గాలి దుమారం రావడంతో పెద్ద చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. రోడ్డుకిరువైపులా భారీ సంఖ్యలో వాహనాలునిలిచిపోయాయి .విషయం తెలిసిన టేకులపల్లి పోలీసులు అక్కడికి చేరుకొని జెసిబి ని తెప్పించి, అడ్డంగా పడిపోయిన చెట్టును తొలగించారు. దీంతో రాకపోకలు కొనసాగాయి. సులానగర్ గ్రామపంచాయతీలోని బోడ తండలో వర్షానికి గాలి,వానకు రేకుల ఇల్లు పూర్తిగా ఎగిరిపోయింది . రేకుల ఇల్లు యజమాని బానోతు బుచ్చి తాను ఒంటరి మహిళలని, తనకు ఇందిరమ్మ ఇల్లు కూడా రాలేదని రోదిస్తూ ఆవేదన వ్యక్తం చేసింది. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేశారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 09 జూన్ 2025

# బీసీ రిజర్వేషన్ సదస్సును జయప్రదం చేయండి

## -జూన్ 10న, తీన్మార్ మల్లన్న ఖమ్మం రాక.., -ఆర్.జె.సి. కృష్ణ



**ఖమ్మం సూర్య బ్యూరో:**
జూన్ 10న ఖమ్మంలో 42% బీసీ రిజర్వేషన్ అమలు తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని ఎంబి గార్డెన్లో మధ్యాహ్నం 2 గ,లకు సదస్సును నిర్వహిస్తున్నాము.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న ,జస్టిస్ చంద్రకుమార్ తదితిర బహుజన మేధావులు హాజరవుతున్నారు.. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ కరపత్రాన్ని ఆవిష్కరిస్తూ ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ 42% రిజర్వేషన్ బీసీ ప్రజలు సాధించుకోవడంతోపాటు కేంద్ర ప్రభుత్వం జరపబోవు జనగణలో కులగనను అంశాన్ని కూడా ఈ సదస్సు సందర్భంగా చర్చిస్తాము అని అన్నారు. ముఖ్యంగా ఖమ్మం ప్రాంతంలోని బీసీ సమాజం ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా వెనుకబాటుతనానికి అత్యధికంగా గురి అవుతున్నది .. కనుక ఈ



రిజర్వేషన్ అమలు అవుతే బీసీ సమాజానికి ఆత్మగౌరవం కలుగుతుంది. కనుక తక్షణమే ఈ ప్రభుత్వం 42% రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు.. బహుజనుల ఆత్మగౌరవ ప్రతీకగా జరిగే ఈ సదస్సును ఖమ్మంలోని బహుజన కుల సంఘాలు.. ఆయా పార్టీలోని బహుజన మేధావర్గం అందరూ కూడా హాజరై ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

# ఎంత ఎత్తు ఎదిగిన ఒదిగి ఉండటం అయిన నైజం

## -అలుపెరగని నేత గా మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు......

## -ఏదులాపురం మున్సిపాలిటీ

**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్ :**
ఏడాది క్రితం వరకు ఆయన ఒక కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు. ఎంత ఎత్తుకు ఎదిగిన ఒదిగి ఉండడం ఆయన నైజం.పాలేరు నియోజకవర్గంలో విస్తృత స్థాయిలో తిరిగి శ్రీనివాస్ రెడ్డి గెలుపుకు కారణమయ్యాడు. మంత్రులతో అత్యంత సన్నిహిత్యం ఉన్న. సాధారణ కార్యకర్తగా ప్రజలతో మమేకం కావడం ఆయన వ్యక్తిత్వానికి మరింత నిదర్శనం. దశాబ్దాల నుంచి కాంగ్రెస్ పార్టీలో తనదైన ముద్ర వేసుకున్న మహానుభావుడు,బైరు హరినాథ్ బాబు. కొండంత పార్టీ అండ ఉన్నా. ఏనాడు, ఏ క్షణాన దర్పణం ప్రదర్శించని అసమాన వ్యక్తిగా. పదవులు ఉన్నా లేకున్నా పదిమందికి సాయం చేసే మంచి మంచి వ్యక్తిగా. పాలేరు నియోజకవర్గంలో ఆయన నిలిచారు. అన్నా అంటే నేనున్నాను అంటూ వచ్చే వ్యక్తిగా ఆయన నిరుపేదల గుండెల్లో దేవుడయ్యాడు. వివరాల్లోకి వెళితే ఏదులాపురం మున్సిపాలిటీ వెంకటగిరి గ్రామంలో ఉన్నటువంటి వ్యక్తి ఈరోజు మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. అయినా గాని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న



ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులకు బైరు హరినాథ్ బాబు స్థానిక నాయకులు అధికారులతో కలిసి వర్షంలో కూడా తడుస్తూ గొడుగులు వేసుకొని భూమి పూజ చేస్తు ప్రజల గుండెల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా నిలుస్తున్నాడు. ఈ కార్యక్రమంలో చిన్నబోయి వెంకటనారాయణ, కందుకూరు వెంకటనారాయణ, సంఘాని వెంకటేష్, అధికారులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

---

# మాగంటి గోపీనాథ్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జూబ్లీ హిల్స్ శాసన సభ్యులు, హైదరాబాద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాగంటి గోపినాథ్ పార్థివ దేహాన్ని మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు లతో కలిసి బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సందర్శించి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజకీయాల్లో అంచలంచెలు గా ఎదుగుతూ ప్రజా తీర్పుతో మూడు సార్లు ఎమ్మెల్యే గా గెలిచిన ఆయన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేశారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ లో ఉన్న నాటి నుండి నేటి వరుకు గోపీనాథ్ తో ఉన్న సుధీర్ఘ



అనుబంధాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. హాస్పిటల్ లో చేరిన రోజు వెంటనే వెళ్లి ఆయనను పరామర్శించడం జరిగిందని ఆనారోగ్యం నుండి కోలుకొని త్వరలోనే తిరిగి మన ముందుకు వస్తారని అనుకున్నానని కానీ ఇలా జరుగుతుందని ఊహించలేదన్నారు. గోపినాథ్ మృతితో మంచి మిత్రుడని కోల్పోవడం దురదృష్టకరమన్నారు. ఆయన మృతి పార్టీకి, హైదరాబాద్ జిల్లా ప్రజలకు తీరని లోటని నామ పేర్కొన్నారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సమయంలో భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని అందించాలని నామ ఆకాంక్షించారు.

# రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందాళ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మం డలం టి సి వి రెడ్డి ఫంక్షన్ హాల్ నందు కూసుమంచి మండలం రాజుపేట గ్రామానికి చెందిన రేల భరత్ సింహా రెడ్డి, స్నిగ్ధ ల వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, పాలేరు నియోజకవర్గం నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# పుష్పాలంకరణ - నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కందాళ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ మద్దులపల్లి గ్రామానికి చెందిన గట్ల అంజయ్య - చైతన్య ల కుమారుడు, కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాలేరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని చిన్నారులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏడుగురు పేకాటరాయుళ్లు అదుపులోకి తీసుకొన్న టాస్క్ ఫోర్స్ పోలీసులు..

## -ఏసీపీ టాస్క్ ఫోర్స్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కొంతమంది పేకాట ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో చింతకాని పోలీస్ స్టేషన్ పరిధి లోని రామకిష్టపూరం గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన పేకాట అడుతున్న ఏడుగురిని అదుపు లోకి తీసుకొని తదుపరి విచారణ నిమిత్తం చింతకాని పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి తెలిపారు.

పేకాట అడుతున్న వారిని అదుపులోకి తీసుకోవాలన్న పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్, చింతకాని పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించి ఉయాలా శ్రీను, Sk. రహీమ్, పగిల్లా శివరమ కృష్ణ, గంటాలా రవీంద్ర, నకులురి రామారావు, మాండా సాయి కిరణ్, Sk. మస్తాన్ అదు పులోకి తీసుకొని వారి నుండి రూ.19 వేల నగ దు, 7 బైకులు , 7 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకు న్నట్లు తెలిపారు. నిందుతులపై తెలంగాణ స్టేట్ గేమింగ్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసినట్లు చింత కాని ఎస్సై తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడి తేఏలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

# విద్యుత్ కు అంతరాయం

**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ జూన్ 8 :**

మండల పరిధి పెద్ద కోరుకొండి పరిధిలో ఉన్న గ్రామాలకు సోమవారం ఉదయం 8 గంటల నుండి 11.30 గంటల వరకు చెన్నూరు ఫీడర్ లో మరమ్మత్తులు కారణం గా చెన్నూరు, రావికం పాడు, లింగాల, యర్రబోయినపల్లి గ్రామాలకు విద్యుత్ కు అంత రాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు తెలిపారు అందుకుగానుఈ సబ్ స్టే షన్ పరిధిలో ఉన్న గ్రామాల లబ్ధిదారులు విద్యుత్ శాఖఅధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

# ఘనంగా గంగానమ్మ జాతర





**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న గంగానమ్మ తల్లి జాతర ఆలయ చైర్మన్, ఆలయ ఫౌండర్ జానకి.శివయ్య, గ్రామ ప్రజల సహకారంతో గంగానమ్మ జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. గంగానమ్మ జాతర సందర్భంగా భక్తులు ఉదయం 10 గంటలనుండి అమ్మవారికి జలాభిషేకం ఘన ంగా నిర్వహించారు. ఆలయ పూజారి శివ కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉదయం 11 గంటల నుండి మహిళలు మంగళ వాయిద్యాల నడుమ పసుపు, కుంకుమ, పూలు పండ్లు, బోనాలను ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, జానకి. యాకయ్య, సూరంశెట్టి భాస్కరరావు, గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.

# మహిళా పోలీస్ అధికారిపై దాడి అహంకార పూరితం

## -ఖమ్మ సేవా సమితి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**

విధి నిర్వహణలో ఉన్న మహిళా పోలీస్ అధికారిని దుర్భాషలాడడమే కాకుండా భౌతిక దాడి చేయడాన్ని పెనుబల్లి కమ్మ సేవా సమితి తీవ్రంగా ఖండించింది. లా అండ్ ఆర్డర్ ను కాపాడేందుకు కుటుంబాలను సైతం పక్కనపెట్టి సేవలందిస్తున్న పోలీసుల పై ఇటువంటి చర్యలకు పాల్పడటం అహంకారపూరితమైన చర్యలుగా వారు పేర్కొన్నారు. దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని ఇటువంటి చర్యలను ఎవరు సమర్ధించరాదని వారు వ్యక్తం చేసారు. జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతికి పెనుబల్లి మండల ఖమ్మ సేవా సమితి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి కమ్మ సేవా సమితి అధ్యక్షులు సూర్యదేవర రవికుమార్, బాధ్యులు బెల్లంకొండ.శ్రీనివాసరావు, అనుమోలు సాంబశివరావు, తాళ్లూరి రవి, దీవెల మంగపతి, రావు, గోగినేని.రమేష్, దొడ్డపనేని రవి, కోమటి ప్రసాద్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలతోనే రైతు వ్యతిరేక విధానాలు తిప్పి కొట్టగలం

## -పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రవి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**




వ్యవసాయ కార్పొరేటీకరణ కోసమే రైతు వ్యతిరేక నల్ల చట్టాలను దొడ్డి దారిన అమలు చేయుటకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని పౌర హక్కుల సంఘం( సీ ఎల్.సీ)రాష్ట్ర ఉపాధ్యక్షులు కూకలకుంట రవి అన్నారు. హిందుత్వ రాజ్య స్థాపన లక్ష్యంగా మోడీ ప్రభుత్వం అడుగులేస్తోందని, దేశభక్తి ముసుగులో దేశ దురభిమానాన్ని ప్రజల మెదడల్లో నూరిపోస్తుందన్నారు. ఆదివారం పెనుబల్లిలో అఖిల భారత ఐక్య రైతు సంఘం ( ఏ.ఐ.యు.కె.ఎస్) కల్లూరు డివిజన్ ప్రథమ మహాసభ ఒగ్గు నాగిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ దేశ ప్రయోజనాలు కంటే కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే మోడీ ప్రభుత్వం ప్రాధాన్యతిస్తుందన్నారు. ఢిల్లీ తరహా రైతు ఉద్యమాలు నిర్వహించినప్పుడే మోడీ ఫాసిస్టు విధానాలను రైతాంగం తిప్పి కొట్టగలదన్నారు. బిజేపీ, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ మధ్యయుగాలనాటి మను ధర్మ శాస్త్రాలనే అమలు చేసే ప్రయత్నం చేస్తుందన్నారు.రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మలీదు నాగేశ్వరావు మాట్లాడుతూ రైతు పండించిన అన్ని రకాల పంటలకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ప్రకారం కనీసం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొల్లేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడంలో విఫ్లమయ్యాయన్నారు.రైతు రుణమాఫీ, రైతు భరోసా, బోనస్ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రం వైఫల్యం చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) ప్రజా పంథా డివిజన్ కార్యదర్శి ఎ . వెంకట రెడ్డి, జిల్లా నాయకులు గంటా శ్రీను,బీరెల్లి లాజర్ ,ట్రేడ్ యూనియన్ ( టీ.యూ.సీ.ఐ) జిల్లా నాయకులు అమర్లపూడి శరత్, మాస్ లైన్ పార్టీ పెనుబల్లి,కల్లూరు మండల కార్యదర్శి కె.పుల్లారావు, సత్తుపల్లి మండల కార్యదర్శి తాటి రాజు, పౌర హక్కుల సంఘం జిల్లా నాయకులు కాటినేని శ్రీనివాసరావు, ఎన్.వీ.రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రైతుల పక్షాన పలు తీర్మానాలు చేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా ఒగ్గు నాగిరెడ్డి, కార్యదర్శిగా బీరెల్లి లాజర్ ఇతర సభ్యులతో రైతు సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కోరం కనకయ్య, తుంబూరు దయాకర్ రెడ్డి

## - రాంరెడ్డి గోపాల్ రెడ్డి మల్లిబాబు యాదవ్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన జిల్లా ఎస్.టి నాయకులు, మాజీ సర్పంచ్ నరసింహ నాయక్,-కస్తూరిబాయ్ ఇలా కుమారుడు వినయ్ -ఇందు ( కామేపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ధారావత్ కృష్ణ, లక్ష్మి ల కుమార్తె ) న వివాహం స్థానిక కళ్యాణమండపంలో వైభవంగా జరిగింది. వివాహం సందర్భంగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్ పాల్గొని నూతన వధూవరులను కలకాలం సుఖ దాంపత్యంతో కలిసి మెలిసి జీవించగలరని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అక్కడికి చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కొద్దిసేపు ముచ్చటించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి పథకం దశలవారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేటట్లుగా జరుగుతుందని, ఇప్పుడు ప్రవేశపెట్టిన భూభారతి చట్ట మును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసు కోవాలని, దీనివల్ల రైతులకు కౌ లుదా రులకు, వారసత్వ హక్కు ఉన్న వారికి శాశ్వత ప్రయోజనం చేకూరు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి, మద్దినేనిరమేష్ బా బు, గుంటుపల్లి శోభన్ బాబు మాగం వెంకటేశ్వర్లు, మేకల మల్లి కార్జునరావు, మేకపోతుల మహేష్, బండి ఉపేందర్ బండి లక్ష్మీనర్సు, ఎస్.కె పాషా, తొండల ముత్తయ్య, పరిమిశెట్టి సాంబయ్య బాదావత్ నాగరాజు, భూక్య నాగేంద్రబాబు, శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, పల్లె వెంకట రాములు, చింతల వెంకయ్య, తురక బిక్షం, గుగులోతు రవి, మొగిలి శ్రీను, చల్ల మల్లయ్య, పైడిపల్లి రాములు వల్లంకొండ బ్రహ్మం అంబడిపూడి సత్యం సామినేని మోహన్ రావు, బొమ్మగా అనిపిచ్చయ్య అనంతుల శ్రీను దేరంగుల తిరపయ్య మరియు బంధుమిత్రులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

## - ఇద్దరికీ తీవ్ర గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**





పెనుబల్లి మండలం పాత కుప్పెన కుంట్ల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి. ద్విచక్ర వాహన దారులు యూటర్న్ తీసుకున్న క్రమంలో అకస్మాత్తుగా కారు ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. పెనుబల్లి మండలం కొత్త కుప్పెనగుంట్ల గ్రామానికి చెందిన వాడపల్లి ఆంజనేయులు, పాత కుప్పెన కుంట్ల గ్రామానికి చెందిన సాదెం గోపాలకృష్ణ అనే బాలుడు ద్విచక్ర వాహనంపై పాత కుప్పెనకుంట్ల వద్ద జాతీయ రహదారిపై యూటర్న్ తీసుకునేందుకు ఆగి ఉన్న వారి ద్విచక్ర వాహనాన్ని విజయవాడ నుండి మణుగూరు కి వెళుతున్న కారు వేగంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయని స్థానికులు వివరించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని పెనుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఇరువురి పరిస్థితి విషమంగా ఉండడంతో ఖమ్మం తరలించారు. వియ్యం బంజర పోలీసులు ప్రమాద ఘటనను స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాలుడు గోపాలకృష్ణ పరిస్థితి అత్యంత విషమంగా ఉండడంతో హైదరాబాద్ తరలించారు.

# శ్రీకర గార్డెన్స్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**-ఆప్యాయత పలకరింపులతో ఆనందించిన పూర్వపు విద్యార్థులు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



అరవింద పాఠశాలలో 1990 సంవత్సరపు బ్యాచ్ లో చదువుకున్న పూర్వపు విద్యార్థులు నేలకొండపల్లి మండలం కేంద్రంలోని శ్రీకర గార్డెన్స్ లో ఆనాటి స్కూల్ కరస్పాండెంట్ వడ్డే వెంకటేశ్వరరావు సమక్షంలో పూర్వపు విద్యార్థులు కలయిక ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ ప్రత్యేక ఏర్పాటు కార్యక్రమానికి ఆనాటి గురువులను పిలిపించుకుని ఆనాటి స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు. పూర్వపు విద్యార్థులు ఒకరినొకరు పలకరింపుతో ఆనందాన్ని అనుభవించారు. అనంతరం అందరూ కలిసి ఆటపాటలతో ఆనందించారు. భోజన కార్యక్రమం అనంతరం కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో అనగాని నరసింహారావు, గుండపనిని లక్ష్మణరావు, తాటికొండ సత్యం, పాలడుగు కిషోర్, సైదిరెడ్డి, వడ్డే నాగేశ్వరరావు, దోసపాటి శేఖర్, రామకృష్ణ, నాగేశ్వరరావు, టి వాసు నెల్లూరి, వెంకటేశ్వర్లు, వల్ల రాజేంద్ర ప్రసాద్, కొండ బాల అశోక్, నల్లపునేని శ్రీను, మురళి, సామినేని మురళి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఎస్ ఐ కూడా ఒక స్త్రీనే

**-దోషులను కఠినంగా శిక్షించాల్సిందే**

**-మహిళా ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి**



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూన్ 8 :** మున్సిపాలిటీ పరిధిలోని ఎన్ఎస్పి లోగుల ప్రధాన భోజనం హోటల్ వద్ద జరిగిన వివాదం విషయం గురించి అందరికీ తెలిసిందే అట్టి విషయంపై ఆదివారం ఫ్రెండ్స్ కార్యాలయం కల్లూరు లోని మహిళా ఏఎంసి భాగం నీరజ ప్రభాకర్ చౌదరి మీడియాతో మాట్లాడుతూ ఎస్ఐ డి.హరిత మీద దురుసుగా ప్రవర్తించిన కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు రాయల రాము ఆయన అనుచరులు పట్ల చట్టపరమైన కఠినమైన చర్యలే ఉంటాయని నీచమైన రాజకీయాలకు ఆస్కారం ఉండదని ఆ సంస్కారం స్థానిక మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల తప్పు కాదని మహిళ ఎస్సై కూడా ఒక స్త్రీనే నని ఏఎంసి మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి మీడియా సమావేశంలో తెలిపారు కల్లూరు మార్కెట్ యార్డ్ నందు నిర్వహించిన పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి ఆమె మాట్లాడుతూ కల్లూరు పోలీస్ స్టేషన్ మహిళా ఎస్సై హరిత పట్ల మద్యం మత్తులో ఆమె పట్ల దురుసుగా ప్రవర్తించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము చేసిన దానిని సభ్య సమాజం క్షమించదని ఈ విషయంలో కూడా రాజకీయాలు చేస్తున్నా వారిని కూడా ప్రజలు పక్కకు పెట్టారు అని ఆమె తెలిపారు నిందితుడిని ప్రోత్సహించే అలవాటే ఉంటే సులభతరమైన సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యేవి అని చట్టం, న్యాయం, ధర్మం అనే ఈ మూడు పదాలకు అర్థం తెలుసు కాబట్టి నిందితుని పట్ల వివిధ రకాలైన సెక్షన్లు నమోదు చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా చట్టానికి పూర్తి స్వేచ్ఛను ఇచ్చామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనహృదయనేతకు ఘన నివాళులర్పిస్తున్న:- మాదినేని దుర్గాప్రసాద్

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**





రఘునాథ పాలెం మండలం ఈర్లపూడి గ్రామంలో మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు బాణోత్ మదన్ లాల్ "దశదిన" కార్యక్రమాల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి మాది నేని దుర్గాప్రసాద్ తన స్నేహితులతో కలిసి పూల మాలలు వేసి జన హృదయ నేతకు ఘన నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు అతనితో కలిసిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు మదన్ లాల్ నేర్పిన విలువలకు కట్టుబడి ఉంటామని వారు కురిపించే ఆశీస్సులే మాకు శ్రీరామరక్షని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు మదన్ లాల్ లేని లోటు పూడ్చలేనిదని ఎంతోమంది కార్యకర్తలకు మనోవేదన కలిగించి శాశ్వతంగా మాకు దూరమయ్యారని ఈ సందర్భంగా పేర్కొన్నారు వారి "ఆశయాలకు" ఆదర్శాలకు" కట్టుబడి ఉంటామని తెలిపారు నివాళులర్పించిన వారిలో రంగా సత్యనారాయణ, నల్లమోతు లక్ష్మీనారాయణ, పుప్పాల అనంతరామయ్య, మాదినేని లక్ష్మణరావు, కారుకొండబోసు, తదితరులు పాల్గొన్నారు,

## వనమా కిరణ్ ను సన్మానిస్తున్న ఆర్యవైశ్య నాయకులు

**వైరాసూర్యమేజర్ న్యూస్:**



ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రమాణ స్వీకారం మహోత్సవం కల్లూరు డిఎస్పి కళ్యాణ మండపంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా పసుమర్తి చంద్రరావు ప్రమాణ స్వీకారం అనంతరం మధిర వైరా కి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులైన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా వనమా కిరణ్ కుమార్ జిల్లా మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు జిల్లా మహిళా విభాగం కోశాధికారిగా నూకల అన్నపూర్ణ నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం ఇన్చార్జిగా మిట్టపల్లి సత్యంబాబు ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా రాయల నాగేశ్వరరావు సెక్రటరీగా పెనుగొండ ఉపేందర్ రావ్ జిల్లా సాంస్కృతి విభాగం సభ్యులుగా రంగ వాసవి మిట్టపల్లి మహాలక్ష్మి వజి నేపల్లి సునీత గజ్జల మణి ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా కొమిరిశెట్టి శ్రీధర్ ధారా జగన్ ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం వారిని ఘనంగా జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం అనంతరం వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘంలో మమ్ములను గుర్తించి పదవులు ఇచ్చి ప్రత్యేక స్థానం కల్పించినందుకు నూతన అధ్యక్షులు పసుమర్తి చంద్రరావుకు ఆర్యవైశ్య సంఘం మహాసభ నాయకులు వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలియజేశారు అంకితభావంతో పనిచేసే అందరి మన్ననలతో ఏకాభిప్రాయంతో నడుచుకుంటామని ఆర్యవైశ్య సంఘం నియోజకవర్గ ఇన్చార్జి మిట్టపల్లి సత్యంబాబు తెలిపారు ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం చేసిన సభ్యులందరికీ ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ పట్టణ సంఘం అధ్యక్షుడు దారా వెంకట కృష్ణారావు నూకల ప్రసాదరావు వజినపల్లి చక్రధరరావు రవి శ్రీధర్ గంగాధర్ కృష్ణమూర్తి వెంకటరమణ జగన్మోహన్రావు నారాయణ కొల్లా రాంబాబు అవినాష్ వెంకటరమణ మురళీకృష్ణ గ్రంధి విశ్వం శ్రీనివాసరావు శివశంకర్ నాగ పవన్ సుజిత్ సైదారావు కార్తీక్ ఉదయ్ తేజ రాయల రోజా బొగ్గవరపు సునీత అభినందనలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన సీపీఐ(ఎం)నాయకులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి (కారేపల్లి జూన్8)మండల పరిధిలోని ఎర్రబోడు సీపీఐ(ఎం)శాఖ కార్యదర్శి కుర్సం శ్రీను-సావిత్రి ల కుమారుడు నవీన్ ప్రజానాట్యమండలి నాయకులు అమరజీవి కుంజా వెంకన్న-సుగుణ ల కుమార్తె శైలజ వివాహం వేడుక శుక్రవారం ఎర్రబోడు లో జరిగింది. ఈ వేడుకలకు సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు సత్యనారాయణ, దొంగల తిరుపతిరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, వజ్జా రామారావు లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో మాజీ సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్లు కొత్తూరి రామారావు, దమ్మాలపాటి ప్రభాకర్. సిపిఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పండగ కొండయ్య,వైరా పట్టణ నాయకులు అమరనేనికృష్ణ. కొంగర సుధాకర్, బోజడ్ల గోవిందరావు, పాకాలపాటి దామోదర్, కుంజా సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ శిక్షణ తరగతులు ప్రారంభం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**




పెనుబల్లి మండలం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరగనున్న రాజకీయ శిక్షణ తరగతులు గాయం తిరుపతిరావు అధ్యక్షతన ఆదివారం వియం బంజర్ లోని అరుణోదయ మెరిట్ స్కూల్లో ప్రారంభమయ్యాయి. అఖిలభారత రాజకీయ తీర్మానాలను సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ బోధించగా సాయంత్రం క్లాసును సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు పార్టీ కార్యక్రమం విశిష్టత గురించి కార్యకర్తలకు వివరించారు. కేంద్రంలో మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రజలపై అనేక భారాలను మోపిందని అన్నారు. మతతత్వ ఎజెండా తో రెచ్చగొడుతూ రాజకీయంగా లబ్ధి పొందే కుట్రలను కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. దేశంలో ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం చేసి ప్రజలు ఆర్థిక అసమానతలను పెంపొందిస్తుందని ఈ సందర్భంగా వివరించారు. దేశంలో రైతులు పండిస్తున్న పంటకు గిట్టుబాటు ధర లేక వ్యవసాయ రంగం నిర్వీర్యం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనేక రంగాలుగా విఫలమైందన్నారు ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చి పథకాల అమల విషయంలో మల్లగుల్లాలు పడుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు పార్టీ కార్యకర్తలు జాగృతితో వ్యవహరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమల విట్టల్ రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మండల కమిటీ సభ్యులు శాఖా కార్యదర్శులు మిట్టపల్లి నాగమణి, చెమట విశ్వనాథం, భూక్య ప్రసాద్, గుడిమెట్ల బాబు, రాజినేని మంగమ్మ, తడికమల చిరంజీవి, చిట్టి మొదుల కృష్ణ, సందే సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని...





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)..

మండలంలోని పలు గ్రామాల్లో జరుగుతున్న శుభ కార్యాలయాల్లో హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రీ భ్రమరాంబ సమేత మల్లి ఖార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణ వ్యవస్థాపకులు, ఆలయాల అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు ఆదివారం పాల్గొన్నారు. పెంట్లం గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాట మయ్య దేవాలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఆయనకు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలనంతరం స్వామివారి వస్త్రా లతో సత్కరించారు. సూర్య జాతీయ దినపత్రిక మండల రిపోర్టర్ చందు( ప్రిన్స్) నూతన గృహ నిర్మాణం సందర్భంగా ఏర్పాటుచేసిన తేనెటి విం దులో పాల్గొని కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపి భద్రాచలం సీతారా మచంద్రస్వామి మెమొంటో అందజేశారు. మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి దేవాలయ చైర్మన్ పానుగంటి రాఘవులు మనవడు అన్న ప్రసన్న వేడుకలో పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు.

నాగళ్ళ చెన్నయ్య కుమారుడు నరేష్ వివాహ వేడుకల్లో పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించారు. ఆదివాసీ నాయకులు తాటి వీరభద్రం సోదరుడి కుమారుడు వివాహ వేడుకల్లో పాల్గొని నవ వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట హరిహర ఫౌండేషన్ సభ్యులు, ఎంఎస్ఆర్ యూత్, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# భారీ గాలివానకు ధ్వంసమైన ఇళ్ళు

-రహదారులపై నెలకొరిగిన పెద్ద పెద్ద చెట్లు,-చెట్లు పడడంతో నిలిచిపోయిన వాహనాల రాకపోకలు

-గుళ్లరేవు,వీరభద్రాపురం గ్రామాల్లో ఇళ్లపైకప్పు ధ్వంసం, -జూలూరుపాడు కోయకాలని వద్ద రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)

మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం భారీ గాలి వాన తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.మండలంలోని గుళ్ళరేవు గ్రామంలో భూక్య చిరంజీవి అనే వ్యక్తి రేకుల ఇల్లు పైకప్పు పూర్తిగా ధ్వంసం అయింది.తీవ్ర గాలివానకు రేకులు ఎగిరిపోవడంతో ఇంట్లో వస్తువులు తడిసిపోయాయి. వీరభద్రా పురం గ్రామంలో పద్దం సావిత్రి రేకులు ఇల్లు పూర్తిగా ధ్వంసం అయ్యి ంది. బలమైన గాలులతో వర్షం రావడంతో ఇంటికి ఉన్న తడికెలు, రేకులు కొట్టుకుపోయాయి.దింతో వారు నిరాశ్రయుల య్యారు.గాలి వాన బీభత్సానికి కొత్తగూడెం,ఖమ్మం ప్రధాన రహదారి జూలూరుపాడు పత్తి మార్కెట్ సమీపంలో భారీ చెట్లు రోడ్డుపై పడ్డాయి.దీంతో వాహనాల రాక పోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.సుమారు గంట వరకు వా హనాలు రోడ్డుపై నిలిచిపోయాయి.జూలూరుపాడు పోలీస్ వారు సహా యక చర్యలు చేపట్టి రోడ్డుపై ఉన్న చెట్లను తొలగించారు.పాపకొల్లు గ్రామంలో చెట్టు రోడ్డుకు అడ్డంగా పడింది.గ్రామస్తులు అడ్డుగా ఉన్న చెట్టును తొలగించారు.జూలూరుపాడు కోయ కాలనీ వద్ద రహదారిపై వర్షపు నీరు భారీగా నిలిచింది.దీంతో వాహనదారులు తీవ్ర అసౌక ర్యానికి గురయ్యారు.వర్షం పడిన ప్రతిసారి ఈ ప్రదేశంలో వర్షపు నీరు నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది.వరుసగా రెం డు రోజు లు బలమైన ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో గ్రామాల్లో జనజీవనం అస్తవ్యస్తంగా తయారైంది.పలు ఇల్లు ధ్వంసం అయ్యాయి.

# జవాన్ కప్ విజేత పోలీస్ జట్టు






కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్) -

మీడియా ఎలెవన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న జవాన్ కప్ క్రికెట్ టోర్నమెంట్ లో పోలీస్ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం జరిగిన ఫైనల్లో సింగరేణి టీమ్ పై 75 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన సింగరేణి తొలుత బౌలింగ్ ఎంచుకుంది... నిర్ణీత 18 ఓవర్లలో పోలీస్ టీమ్ 7 వికెట్ ల నష్టానికి 175 పరుగులు సాధించింది.ఆ జట్టులో బాల , హనుమంతు చెరో 44 పరుగులు భారీ స్కోరుకు బాటలు వేసారు.. సింగరేణి టీమ్ బౌలర్ లు రాంబాబు 3, అరూప్, శివ రెండు వికెట్లు సాధించారు.అనంతరం లక్ష్య చేదనకు బరి లోకి దిగిన సింగరేణి ఆదిలోనే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది... చివరికి 16 ఓవర్లలో 100 పరుగులు మాత్రమే సాధించి పరాజయం పాలైంది... మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా ట్రాఫిక్ ఎస్ ఐ నరేష్ ఎంపికయ్యారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ జ్యూడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ రవి కుమార్, డీఎస్పీ రెహ్మాన్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే షాబీర్ పాషా, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ 1 టౌన్ 3 టౌన్ సి ఐ లు కరుణాకర్, శివ ప్రసాద్ , సింగరేణి స్పోర్ట్ అధికారి పొలదాసు శ్రీనివాస్, టీ యూ డబ్ల్యు జె జిల్లా అధ్యక్షులు ఇమ్మంది ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.. అనంతరం మాజీ సైనికులకు ఘనంగా సన్మానించారు.. ఈ సందర్భంగా మొదటి విజేత కు లభించే రూ 30 వేల తో పాటుగా మొత్తం రూ 70 వేలు సైనికుల సంక్షేమ నిధికి జమ చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు.

## తిరుమలాయపాలెం మండల నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు..

-అధ్యక్షుడిగా పసలాది సత్యనారాయణ.

-కార్యదర్శిగా పప్పుల శ్రీనివాసరావు



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

తిరుమలాయపాలెం మండల జర్నలిస్టుల సంక్షేమం కోసం ముందు అడుగూ పడింది.ఆదివారం మండల కేంద్రం రైతూ వేదికలో మండల జర్నలిస్టులు. నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు సమావేశం ఏర్పాటు చేశారు. పాసలాది సత్యనారయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో .నూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షులను. ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది.మండల ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడుగా పాసలాది సత్యనారాయణ.(నమస్తే తెలంగాణ). ఉపాధ్య క్షులుగా. గోవింద సురేష్. (సూర్య). పోలే పొంగు నాగరాజు (దిశ). కూరపాటి విజయ్ (ఆర్యాన్ న్యూస్).ప్రధాన కార్యదర్శి గా పప్పుల శ్రీనివాస్(మనం). గౌరవ సలహాదారులు. చిరసవాడ సత్యనారాయణ( సాక్షి) కోశాధికారి సుందర్ రావు (ఆధ్రజ్యోతి). సహాయ కార్యదర్శి. గాదరి బాబు.(పృథ్వి).కొలిశెట్టి వేణు ( పెన్ పవర్). యడవల్లి నాగరాజు (అమ్మ న్యూస్). ప్రచార గుజ్జ రామకృష్ణ(వార్త).లను కమిటీ సభ్యులు ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులు, కామల్ల వీరయ్య,పుల్లూరి ప్రభాకార్, గాదర్ వెంకన్న, కనకరాజు, గాదరి వెంకన్న, పాల్గొన్నారు,

## జిల్లా ఆర్యవైశ్య సంఘం మహాసభలు

-అధ్యక్షులుగా పసుమర్తి ప్రమాణ స్వీకారం



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ఆర్యవైశ్య జిల్లా మహాసభ కల్లూరు లో నిర్వహించడం జరిగింది.సభ కార్యక్రమం అనంతరం రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు అమర వాది లక్ష్మీనారాయణ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనం తరం జిల్లా అధ్యక్షుడు పూర్ణచంద్రరావు సమక్షంలో నేలకొండపల్లి కొ న్ని అత్యున్నతమైన పదవులు అలంకరి చడం జరిగింది. ఈ పదవుల ప్రమాణ స్వీకారం రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణం స్వీకారం చేసిన వారిలో వర్కింగ్ ప్రెసిడెంట్గా నాగుబండి శ్రీనివాసరావు, ఉ గా ఎర్ర నాగేశ్వరరావు, గరిని వెంకటేశ్వర్లు, జిల్లా పొలిటికల్ చైర్మన్గా మాటూరి సుబ్రహ్మణ్యం జిల్లా విద్యా కమిటీ చైర్మన్గా మందారపు వెంకటేశ్వర్లు కార్యవర్గ సభ్య లుగా కొత్త వేణుబాబు,దోసపాటి అచ్యుతరామయ్య, తెల్లాకుల అశోక్, వినిశెట్టి గోపికృష్ణ ప్రమాణస్వీ కారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన వారికి నేలకొండపల్లి పట్టణ అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పైడిపల్లి ఆధ్వర్యంలో వృద్దులకు అన్నదానం



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

టిపిసిసి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో పైడిపల్లి రాకేష్ వర్ధంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక దివ్య దయాల్ వృద్ధాశ్ర మంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులకు అన్నదానం చేయడం తనకు ఆనందాన్ని కలిగిస్తోందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొసంగులపాటి కోటేశ్వరరావు, భూక్య భద్రు నాయక్, మరీదు శ్రీనివాసరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్‌లో బెట్టింగ్ పెట్టి నష్టపోయి యువత ఆత్మహత్యలు చేసుకుంటున్నారు

## –ఆన్‌లైన్ బెట్టింగులను పెంచి పోషిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

## –డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్

**వైరాసూర్యమేజర్ న్యూస్ః–**

పది రోజుల నుంచి ఊపు ఉత్సాహంగా సాగుతున్న డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర అప్పులు చేసి ఆన్‌లైన్ లో బెట్టింగ్ పెట్టి నష్టపోయిన యువత దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యల చేసుకుంటున్నారని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్. బషీరుద్దీన్ ఆరోపించారు. చెడు వ్యసనాలు వద్దు, పోరాటాలే ముద్దు అనే నినాదంతో డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర 10వ రోజు ఆదివారం వైరా రూరల్ మండలం అష్టగుర్తి, గొల్లెనపాడు, గొల్లపూడి, రెబ్బవరం, జింకలగుడెం, తాటిపూడి గ్రామాలలో యాత్ర సాగింది.రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్.బషీరుద్దీన్ మాట్లాడుతూ పెద్ద, పెద్ద కార్పొరేట్ శక్తులు యువత యొక్క ఆలోచనలను ఎలా ఉన్నాయని తెలుసుకొని ఆన్లైన్ రూపంలో యువతను ఆకర్షించి డబ్బులు పెడితే మీకు డబ్బులు వస్తాయని ఆశ చూపి యువత ద్వారా ఆన్లైన్ బెట్టింగ్ పెట్టించి వేల మంది నుంచి లక్షల రూపాయలు డబ్బులను కాజేస్తున్న పాలకులు పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ఆన్లైన్ బెట్టింగ్ వల్ల పెద్ద, పెద్ద కార్పొరేట్ సంస్థలు బాగుపడుతున్నాయని, దీని వల్ల యువత జీవితాలు ఆగం చేసుకుంటున్నారని వివరించారు. ఈ ఆన్ లైన్ బెట్టింగ్ వల్లనే యువత గంజాయి, డ్రగ్స్, మద్యం మారక ద్రవ్యాలు బారిన పడుతున్నారని ఆరోపించారు. ఈ యాత్రలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దల ప్రభాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం వీరబాబు, యాత్ర మేనేజర్ సత్తెనపల్లి నరేష్, జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మ ముత్తారావు, బొడ్డు మధు, గడ్డం విజయ్, యాత్ర బృందం సభ్యులు రావులపాటి నాగరాజు, ఎలిజాల గోపీనాథ్, కురెల్లి రాకేష్, కురెల్లి ధీరజ్, వేణు తదితరులు యాత్ర చేస్తున్నారు. డివైఎఫ్ఐ సైకిల్ యాత్రకు గిరిజన సంఘం జిల్లా





ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం, సిపిఐ(ఎం) వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, సిఐటియూ నాయకులు తోట నాగేశ్వరావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తూము సుధాకర్, రైతు సంఘం నాయకులు కిలారు శ్రీనివాసరావు, మేడా శరాబంది, చిత్తారు నాగరాజు, చిత్తారు లక్ష్మణ్, శీలం వెంకటరెడ్డి, కెవిపిఎస్ నాయకులు మాగంటి తిరుమలరావు, కారుమంచి జయరావు, పార్టీ వైరా పట్టణ నాయకులు గుడిమెట్ల మోహన్ రావు, పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు బాణాల కృష్ణమాచారి, షేక్ మజీద్ బి, వెంపటి రాజా, మడుపల్లి శ్రీను, షేక్ ఖాసిం, ప్రజా సంఘాల నాయకులు షేక్ రెహనా, నర్వనేని చిన్న సత్యనారాయణ, అమరనేని కృష్ణ, బిలాల్, నల్లమోతు రాజాబాబు నల్లమోతు వెంకటనారాయణ, దొంతిబోయిన అచ్చారావు, తూము అశోక్ తదితరులు పాల్గొని యాత్ర బృందానికి సంఘీభావం తెలిపారు.

# ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేసిన డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ, ఖమ్మం జిల్లా నందు నూతనంగా పోస్టింగ్ తీసుకొని,30 రోజులు ట్రైనింగ్ పూర్తి చేసిన 18 మంది వసతి గృహ సంక్షేమ అధికారులకు డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ట్రైనింగ్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఎస్సీ బాలుర వసతి గృహం (బి) ఖమ్మం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ,విధి నిర్వహణలో మంచి పేరు తీసుకురావాలని, అడ్మిషన్ పెంపుదలకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అందరూ స్థానికంగా నివాసం ఉంటూ, విద్యార్థులకు అందుబాటులో ఉండాలని, మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని, విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరమ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, కోశాధికారి కే.తిరుపతిరావు, టీఎన్జీవోస్ ఈసీ మెంబర్ ఎన్.విజయ, ఖమ్మం జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ శాఖలలో నూతనంగా జాయిన్ అయినా 27 మంది వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం సంకల్పతో కలిసి నడుస్తాం

## –బాలాజీ ఎస్టేట్స్ తరుపున తలసేమియా చిన్నారులను విమానం ఎక్కిస్తాం

## –మందుల పంపిణీ కార్యక్రమంలో బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి

## –చిన్నారుల్లో మానసికస్థైర్యం పెరగాలి

## –టీజీఎస్ ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి డాక్టర్ గిరి సింహరావు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తలసేమియా చిన్నారుల బాదలను చెప్తుంటే విన్నామని, కాని వారిని చూస్తే మనుసు చలించిపోతుందని బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి అన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సంస్థ కార్యాలయం వద్ద తలసేమియా చిన్నారులకు ఉచిత మందులను పంపిణీ చేశారు. బాలాజీ ఎస్టేట్ అధినేత వత్సవాయి రవి, టీజీఎస్ ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి డాక్టర్ గిరి సింహారావు పాల్గొని చిన్నారులకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వత్సవాయి రవి మాట్లాడుతూ ఇటీవల తమ సంస్థ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన సమయంలో ఒక్కసారి సూది గుచ్చి రక్తం తీస్తుంటే ఎంతో బాదవేసిందని, రక్తదాతలు సూది గుచ్చించుకునేందుకు ఎంతో ఇబ్బంది పడ్డారన్నారు. అదే రక్తం ఎక్కించుకునేందుకు చిన్నారులు నెలకు రెండుమూడు సార్లు సూదులు గుచ్చించుకునేందుకు ఎంత నరకయాతన అనుభవిస్తున్నారో తనకు అర్థమవుతందన్నారు. ఆ భగవంతుడు తలసేమియా చిన్నారులకు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు. ఇక నుండి తలసేమియా చిన్నారులకు అండగా ఉండేందుకు సంకల్ప సంస్థతో కలిసి నడుస్తామని అన్నారు. చిన్నారుల కోసం ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయిస్తామన్నారు. చిన్నారుల్లో ఆనందం చూసేందుకు సంకల్ప సంస్థ పదవ తరగతి పాస్ అయిన వారిని విమానం ఎక్కిస్తుందని విన్నామని, ఈ సారి తమ బాలాజీ ఎస్టేట్ తరుపున 50



మంది తలసేమియా చిన్నారులను విమానం ఎక్కించి వారి సంతోషంలో పాలుపంచుకుంటామని తెలిపారు. ఆర్టీసీ కరీంనగర్ జోనల్ వైద్యాధికారి గిరి సింహరావు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు, తల్లిదండ్రులు ఆత్మస్థైర్యంతో ధైర్యంగా ఉండాలని అన్నారు.

వ్యాది వలన చిన్నారులకు వచ్చిన ప్రమాదం లేదని, ఆ వ్యాదిని తలుచుకొని బాదపడడం వలన త్వరగా అనారోగ్యాలకు పాలై జీవితాలను కోల్పోతారని అన్నారు. చిన్నారులు సాధారణ జీవితం గడిపేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. క్రమం తప్పకుండా రక్తం ఎక్కించుకుంటూ, మందులు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంకల్ప సంస్థ ఫౌండర్ పి.అనిత, ఉపాధ్యక్షురాలు పి.పావని, కోశాధికారి పి.రవిచందర్, ఉదయ్ భాస్కర్, వంశీకిరీటి, ఉపేందర్, మధు, ప్రముఖ మీడియా ప్రతినిధి అడప నాగేందర్, డాక్టర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి మండల బిజెపి గిరిజన మోర్చా

## –అధ్యక్షులుగా బాదావత్ రాజేష్

## –నియామకపు పత్రాన్ని అందజేసిన పార్టీ మండల అధ్యక్షులు జర్పల రామారావు



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

అభినందించిన భూక్య శ్రీను నాయక్, పోలూరి రామచంద్రయ్య, జర్పల కృష్ణ కామేపల్లి, జూన్ 8 : కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన బాదావత్ రాజేష్ బిజెపి గిరిజన మోర్చా మండల అధ్యక్షులుగా నియమితుల య్యారు.ఆదివారం మండల పార్టీ అధ్య క్షులు జర్పల రామారావు నియామకపు పత్రాన్ని మండల కేంద్రమైన కామేపల్లి లో రాజేష్ కు అందజేశారు.గిరిజన మోర్చా మండల అధ్యక్షులుగా నియమితులైన రాజేష్ ను గిరిజన మోర్చా రాష్ట్ర నాయ కులు భూక్య శ్రీను నాయక్, పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోలూరి రామచంద్రయ్య, మండల ప్రధాన కార్యదర్శి జర్పల కృష్ణ,ధరావత్ బాలకృష్ణ, వీరబోయిన మందార్ అభినందించారు.గిరిజన మో ర్చా మండల అధ్యక్షులుగా తనను నియ మించినందుకు రాజేష్ మండల పార్టీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గిరిజన మో ర్ఛ అభివృద్ధికి, గిరిజనుల సమస్యల పరి ష్కారానికి, పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా రాజేష్ స్పష్టం చేశారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

## -మండలానికి చేరిన యువ చైతన్య యాత్ర..

## -చిన్నమునగాలలో ఘన స్వాగతం..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**

నేటి యువత చెడు వ్యసనాలను వీడి సన్మార్గంలో నడవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీర్ అన్నారు. డివైఎఫ్ఐ అద్వర్యం లో చెడు వ్యసనాలు వద్దు పేదప్రజల సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలే ముద్దు అనే నినాదంతో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సైకిల్ యాత్ర మండలంలో చిన్నమునగాల గ్రామానికి చేరుకుంది.ఈసందర్భంగా స్థానిక డివైఎఫ్ఐ సీపీఎం జిల్లా కమిటీ తాళ్లపల్లి క్రిష్ణ మండల కార్య దర్శి చెరుకుమల్లి కుటుంబరావు గ్రామ శాఖ కార్యదర్శి చింతనిప్పు నరస ింహ రావు వారికి ఘన స్వాగతం పలికారు.ముందుగా సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి డివైఎఫ్ఐ జెం డాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా కార్యదర్శి బషీర్ మాట్లా డుతూ డ్రగ్స్ గంజాయి కొకైన్ మధ్యపానం తండాకు సోషల్ మీడియా లో వచ్చే ఆన్లైన్ బెట్టింగ్ ఆటల వల్ల యువత తమ జీవితాలను నూరెళు నిండకూండానే చిన్న వయసులోనే తనువు చాలించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు.చేతికి అంది వచ్చిన కొడుకు లు కుటుంబాలకు అండగా నిలవాల్సిన తరుణంలో చెడు అలవాట్లకు బానిసై డ్రగ్స్ ఆన్లైన్ ఆటల మూలంగా కుటుంబాలు రోడ్డున పడి ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారన్నారు.ఈ యువ చైతన్య యాత్రకు ఇప్పటివరకు తిరిగిన గ్రామాల్లో ఈకార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అద్యక్షుడు మద్దాల ప్రభాకర్ యాత్ర మేనేజర్ సత్తెనపల్లి నరేష్ ఉపాద్యాక్షుడు గుమ్మా ముత్తారావు చింతల రమేష్ శీలం వీరబాబు గడ్డం విజయ్ బొడ్డు మధు రావులపాటి నాగరాజు యార్రా సాయి ఎలిజాల గోపీనాథ్ కురెల్లీ రాకేష్ ధీరజ్ స్థానిక నాయకులు జొనెబోయిన అంజయ్య అన్నారాపు వెంకటేశ్వర్లు పాపగంటి నాగార్జున్ కంపసాటి శివ చెరుకుమల్లి పురుషోత్తం పాపగంటి ఆశీర్వదాం తాతా నగేష్ బొగిని నరసింహా రావు కోటేశ్వరరావు చెరుకుమల్లి మోహన్ రావు తదితరులు పాల్గొని యాత్రకు సంఘీభావం తెలిపారు.

# ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా పదవీ ప్రమాణ స్వీకారం చేస్తున్న పసుమర్తి

## – చంద్రావు ను గజమాలతో సత్కరిస్తున్న రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు

## – ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తా



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూన్ 8 :**

ఆర్యవైశ్యుల సమాజ అభివృద్ధికి అన్ని విధాలుగా పాటుపడతామని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారా యణ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు ఆదివారం కల్లూరులో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం జరిగింది ఈ సం దర్భంగా వారు విశిష్ట అతిథులుగా విచ్చేసి ప్రసంగించారు ఆర్యవైశ్యుల వ్యాపార రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో కూడా నిర్ణయించాల్సిన అవసరము ఉంద న్నారు భవిష్యత్తులో ఆర్యవైశ్యుల సంక్షేమానికి రాష్ట్ర సంఘం అండగా నిలుస్తుందన్నారు పేద ఆర్యవైశ్యుల పిల్లలకు విద్యారంగంలో రాణించేలా ఆర్థిక చేత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు తెలంగాణలో వెనుకబడిన ఆర్యవైశ్యులను ఏబీసీలుగా గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వము సానుకూలంగా ఉందని కల్వ సుజాత తెలిపారు ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు భట్టి తుమ్మల పొంగులేటీ ల సహాయ సహకారంతో ఆర్యవైశు ్యల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటం జరుగుతుందన్నారు ప్రభుత్వ పరంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తించేలా తాము ఆర్యవైశ్య సంఘ పరంగా కృషి చేస్తామన్నారు నూతనంగా జిల్లా అధ్యక్షులు గా పదవి బాధ్యతలు చేపట్టిన పసుమర్తి చంద్రావు కూడా రాజకీయంగా ఎంతో అనుభవం కలిగినందున జిల్లాలు ఆర్యవైశ్యుల సంఘ పరంగా మరింత సేవా కార్యక్రమాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గా పసుమర్తి చందరావు తో పాటుగా ప్రధాన కార్యదర్శులుగా వనమా కిరణ్ కుమార్ గొల్ల రాధాకృష్ణమూర్తి కోశాధికారిగా పసుమర్తి వెంకటేశ్వరరావు మహిళా విభాగం అధ్యక్షురాలుగా దోసపాటి సంధ్యారాణి ప్రచార కార్యదర్శిగా కే బలరాం తో పాటు పలు అనుబంధ సంఘాల కమిటీల వారిని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పుల శారద పై విధంగా పదవి ప్రమాణ స్వీకారం చేయించారు ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన అధ్యక్షులు పసుమర్తి చంద్రావు తో పాటుగా కార్యవర్గ బాధ్యులందర్నీ గజమాలతో సత్కరించి అభినందించారు అంతకుముందు కల్లూరులో ఆర్యవైశ్యుల పసుమర్తి చంద్రావు తో పాటు కలసి భారీ ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు పసుమర్తి రామకృష్ణ కాటేపల్లి రజనీకాంత్ అనుమోలు శ్రీనివాసరావు చారుగుండ్ల అచ్యుత సీతారామారావు దోసపాటి భాస్కరరావు జిల్లా ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు శుభాకాంక్షలు

## – తెలిపిన కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ

## -మాదిగలకు మంత్రి పదవి కేటాయించడం పట్ల సి.ఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు


**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**



ధర్మపురి శాసనసభ్యులుగా గెలిసి ఈరోజు క్యాబినెట్ విస్తరణలో మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన మాదిగల ముద్దుబిడ్డ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి తెలంగాణ మాదిగ జాతి తరపున తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులుదళిత రత్న డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మాదిగల జనాభా అధికంగా ఉందని,కాంగ్రెస్ పార్టీ లో మాదిగలకు మంత్రి పదవి కేటాయించడం పట్ల ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన గోళ్ళ రాధాకృష్ణమూర్తి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఆదివారం నాడు కల్లూరు లో జరిగిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రావు తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోళ్ళ రాధాకృష్ణమూర్తి మరియు వనమా కిరణ్ కుమార్ చేత తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు . సుమారు 3000 నుండి 4000 మంది జిల్లా ఆర్యవైశ్యులు హాజరయ్యారు . ప్రమాణ స్వీకారం చేసిన జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రావు మాట్లాడుతూ జిల్లా ఆర్యవైశు ్యలందరు కూడా నా మీద నమ్మకంతో ప్రేమతో ఏకగ్రీవంగా ఈ అధ్యక్ష పదవిని కట్టబెట్టారని వారందరికీ సభ సాక్షిగా కృతజ్ఞతలు తెలియజేశారు . అని అలాగే జిల్లాలోని ఆర్యవైశ్యులు రాజకీయంగా గాని సామాజికంగా గాని జిల్లాలో ఎక్కడ ఎవరికి ఏ అవసరం ఉన్న నన్ను సంప్రదించవచ్చని వారందరికీ నా చేతనైనంత సహాయ సహకారాలు అందిస్తానని ఇప్పటివరకు ఎంత ప్రేమాభిమానాలు అందించారో ఇక ముందు కూడా అదే అభిమానాలు ప్రేమ నాయందు అలాగే ఉంచాలని కోరారు . ప్రధాన కార్యదర్శి గోళ్ళ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ పసుమర్తి చంద్రరావు ఎంతో నమ్మకంతో నాకు ఈ పదవిని ఇచ్చారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నా శక్తి కొలది జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడికి చేదోడు వాదోడుగా ఉండి జిల్లా అభివృద్ధిలో తన వంతు బాధ్యతను అందించి తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ లో మన జిల్లా ను ముందంజ లో ఉంచడానికి కృషి చేస్తానని తెలిపారు . అలాగే నా మీద ఎంతో అభిమానంతో మా వెన్నంటి ఉన్న ఖమ్మం నగరంలోని ఆర్యవైశ్య ప్రముఖులకు ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ పాలకవర్గానికి ధన్యవాదాలు తెలిపారు .వీరితో పాటు ఇంకా ఈ పాలకవర్గంలో కోశాధికారి పసుమర్తి వెంకటేశ్వరరావు , ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాల్వాయి వెంకటేశ్వరరావు , ప్రచార కార్యదర్శిగా కొప్పరపు బలరాం , వర్కింగ్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గంగాధర జగదీష్ కుమార్ , డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు , ఉపాధ్యక్షులుగా నూకల వాసు , వీరవెల్లి రాజేష్ , ముఖ్య సమన్వయ కర్తగా చారుగుండ్ల వెంకట లక్ష్మి – నరసింహారావు , సహాయ కార్యదర్శులుగా పాల్వాయి సీతారామారావు , వనమా సత్యప్రసాద , మెంబర్ షిప్ ఛైర్మన్ గా పసుమర్తి గోపాలరావు , అధికార ప్రతినిధిగా చలువాది నగేష్ కుమార్ , పళ్ళబోతు ప్రసాదరావు , యువజన విభాగం అధ్యక్షులుగా కొదుమూరు ఉమేష్ గుప్త , మహిళా విభాగం అధ్యక్షురాలుగా దోసపాటి సంధ్యారాణి , రాజకీయ విభాగం కమిటీ చైర్మన్గా రంగా హనుమంతరావు , సాంస్కృతిక విభాగం కమిటీ చైర్మన్గా నంబూరు సత్యనారాయణ , లీగల్ కమిటీ చైర్మన్గా కొత్త వెంకటేశ్వరరావు , విద్యా విభాగం కమిటీ చైర్మన్గా రాయల నాగేశ్వరరావు , వాణిజ్య విభాగం కమిటీ చైర్మన్గా గుండు ఉమామహేశ్వరరావు , చిరు వ్యాపార సంఘం అధ్యక్షుడిగా మిట్టపల్లి రవి కుమార్ , వాసవి సేవాదళ్ అధ్యక్షుడిగా పబ్బతి ప్రదీప్ కుమార్ , క్రీడ విభాగం కమిటీ అధ్యక్షుడి గా కోన మణికంఠ , హెల్త్ అండ్ వెల్ఫేర్ విభాగం కమిటీ అధ్యక్షులుగా పసుమర్తి లక్ష్మణరావు , మీడియా విభాగం కమిటీ అధ్యక్షులుగా కొత్తూరు రమేష్ మరియు కార్యవర్గాలు ప్రమాణ స్వీకారం చేశారు .